ఉదయం 304545
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA
విజయవాడ
మంగళవారం
20-8-1974
THE ANDHRA PATRIKA
Regd. II / VJ. NO. 49
ఆంధ్రపత్రిక
FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం: 61
సంచిక: 138
పుటలు: 4
వెల: 25 పైసలు

సమ్మె చేసిన రైల్వే సిబ్బందికి ఉద్యోగాల విషయమై లోక్‌సభలో రభస: మంత్రి ప్రకటనకై సభ్యుల పట్టుదల



"మన దేశంలో టెలివిజన్ను పెట్టేస్తే ఈ పిల్లా, అప రేషన్ల గొడవలు ఉండవుగా!"

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఇటీవల జరిగిన సమ్మె సమయంలో దుష్ప్రవర్తన, విద్రోహ చర్యలకు బాధ్యులుకాని రైల్వే ఉద్యోగులను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకునే విషయమై రైల్వేమంత్రి ప్రకటన చేయనిచో ఆగస్టు 21న రైల్వేమంత్రిచేత రైల్వే అనుబంధ బడ్జెట్ ప్రతిపాదించనివ్వమని నేడు లోక్‌సభలో గందరగోళపు దృశ్యాల మధ్య ప్రతిపక్ష సభ్యులు హెచ్చరించారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల విషయమై తాను ఇచ్చిన వాదాయి తీర్మానం నోటీసు ఏమయింది అని సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్త సభాపతిని అడిగినతర్వాత ప్రతిపక్ష సభ్యులు పై ప్రకటన చేశారు.

దుష్ప్రవర్తనం, విద్రోహచర్యలకు బాధ్యులు కానివారిని [illegible] ఉద్యోగంలో చేర్చు కొనాలని శ్రీ గిరి చెప్పినట్లు పత్రికలలో వచ్చిన వార్తను శ్రీ గుప్త చదివారు.

రైల్వేమంత్రితో తాను ఫలప్రదమైన చర్చలు జరిపినట్లు రాష్ట్రపతి చెప్పారని కూడా శ్రీ గుప్త పేర్కొంటూ, విద్రోహం దుష్ప్రవర్తన నేరారోపణలు లేనివారిని ఇంకా పనిలోకి ఎందుకు తీసుకోలేదని కోపంగా ప్రశ్నించారు.

ఈ కేసులన్నీ పరిశీలించడానికి మూడు నాలుగు నెలలు పట్టుతుందని రైల్వే జనరల్ మేనేజర్లు తనకు చెప్పారని ఆయన అన్నారు.

శ్రీయుతులు అటల్‌బిహారీవాజిపేయి, మధు లిమాయే, జ్యోతిర్మయిబసు, రామావతార్‌శాస్త్రి, మధుదండవతే, శ్రీమతి పార్వతీకృష్ణన్ ప్రభృతి ప్రతిపక్ష సభ్యులంతా ముకుమ్మడిగా లేచి నిలబడ్డారు. మంత్రి ప్రకటన చేయాలన్నమాటతప్ప మరేమీ వినబడలేదు.

[illegible]

నర్మదానది వరదలలో ఖల్‌ఘాట్ వంతెన మునక: బొంబాయి—ఆగ్రా రహదారిలో ఆటంకం

[illegible]

కావేరీనదికి వరదలు: మైసూరు రాష్ట్రంలో ప్రజలకు హెచ్చరిక

మైసూరు, ఆగస్టు 19: [illegible] కృష్ణరాజసాగర్ [illegible] 124.45 [illegible] 124.80 [illegible]

ఒరిస్సా వరదలలో ఇద్దరి మృతి: కటక్ జిల్లాలో పరిస్థితి మరింత అధ్వాన్నం

భువనేశ్వర్, ఆగస్టు 19: కటక్‌జిల్లాలో వరద పరిస్థితి నేడు మరింత అధ్వాన్నంకాగా మయూర్‌భంజ్, బాలసోర్ జిల్లాలలో పరిస్థితి మెరుగుపడినట్లు ఇక్కడకు అందిన వార్తల వల్ల తెలుస్తోంది.

బ్రాహ్మణి, ఖరస్రోత, వైతరణి నదుల వరదమట్టం పెరుగుతున్నది. అయితే సువర్ణరేఖ, బుర్హబలంగ్, జలాక నదుల వరదలు తగ్గుముఖంపట్టాయి.

వరదలవల్ల మయూర్‌భంజ్ జిల్లాలో ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు వార్తలు అందాయి.

బ్రాహ్మణి వరదమట్టం [illegible] రైల్వే వంతెన వద్ద 71.20 అడుగులకు పెరిగింది. అక్కడ ప్రమాదకరస్థాయి 67.50 అడుగులు.

[illegible]

మిత్రాపూర్ వద్ద వైతరణి నది వరదమట్టం [illegible] 500 అడుగులకు పెరిగింది. [illegible]


కటక్‌జిల్లాలోని [illegible] బ్లాకులలోని 99 గ్రామాలను వైతరణినది వరదలు జలమయం చేశాయి.

శుభవార్త

రామాయణం సుందర కాండతోనూ, భారతం విరాట పర్వంతోనూ, భాగవతం దశమ స్కంధంతోనూ ఆరంభించి పరనపారనాదులు జరపటం సంప్రదాయం.

ఆరీత్యానే శ్రీమద్వాల్మీకి రామాయణంలోని సుందర కాండను శ్లోక వ్యాఖ్యానాలలో ప్రచురిస్తూ వచ్చాము. ఇది త్వరలో పూర్తి కావస్తున్నది. ఆ వెంటనే బాలకాండ ప్రారంభించబోతున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం.

—సంపాదకుడు



రాష్ట్రపతి ఎన్నికకు 17 వ తేదీన జరిగిన పోలింగ్‌లో ప్రధాని శ్రీమతి గాంధి వోటు వేస్తున్న దృశ్యం

శ్రీ గిరికి ఎం. పి. ల వీడ్కోలు కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: రాష్ట్రపతి పదవి నుండి విరమిస్తున్న శ్రీ వి. వి. గిరికి గురువారమునాడు పార్లమెంటు మధ్య హాలులో పార్లమెంటు సభ్యులు వీడ్కోలు చెబుతారు.

పార్లమెంటు సభ్యుల తరఫున వీడ్కోలు పత్రాన్ని లోక్‌సభాపతి శ్రీ ధిల్లాన్ శ్రీ గిరికి సమర్పిస్తారు.

పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసిన ఒక పత్రాన్ని శ్రీ వి.వి. గిరికి సభాపతి బహూకరిస్తారు.

రాజ్య సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19: [illegible]

శాసనమండలి నిరవధికంగా వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు, ఆరు వారాల బడ్జెట్ చర్చల అనంతరం నేడు నిరవధికంగా వాయిదాపడ్డాయి. 1974—75కు చెందిన రు. 675 కోట్ల బడ్జెట్ తోపాటు ప్రభుత్వం బిల్లులు 20 ఈ సమావేశంలో ఆమోదించబడ్డాయి.

ప్రస్తుత బడ్జెటు సమావేశాలు 101 గంటల 31 నిముషాలు 39 సార్లు కూర్చుని నిర్వహించబడ్డాయి. 71 సావధాన తీర్మానాలపై ప్రకటనలు జరిగాయి. నాలుగు అంశాలపై స్వల్పచర్చ జరిగింది. 20 ప్రభుత్వ బిల్లులు ఆమోదించబడ్డాయి. ప్రభుత్వతీర్మానం ఒకటి ఆమోదించబడింది. సభవారు రెండు సంతాప తీర్మానాలు చేశారు.

మూడు అనధికార తీర్మానాలపై సభలో చర్చజరిగింది. మూడు హక్కుల తీర్మానాలు, మూడు ప్రభుత్వ తీర్మానాలు పరిశీలించబడ్డాయి. నక్షత్రగుర్తుగల ప్రశ్నలు 229. స్వల్పవ్యవధిప్రశ్నలు ముప్పయిమూడింటికి సమాధానాలు ఇవ్వబడ్డాయి. 2033 అనుబంధప్రశ్నలకు సమాధానాలు ఇవ్వబడినవి. మంత్రులు 124, సభ్యులు 326ప్రసంగాలు చేశారు

పార్టీలలో బలాలు:—కాంగ్రెసు 67, జనసంఘ్ 6, కమ్యూనిస్టు 4, స్వతంత్ర 1, ఎస్ డి ఎఫ్ 2, ఎస్ డి 2, ఇండిపెండెంట్లు 8. మొత్తం 90.

మద్రాసు, ఆగస్టు 19: తమిళనాడులో పోలీసువారు నెలకొల్పిన ఆహారధాన్యాల ఆచూకీ విభాగంవారు ఈ ఏడాది మొదటి ఆరు నెలలలోను రు. 62 లక్షల కిమ్మతు చేసే బియ్యం—ధాన్యం దొంగ నిల్వలు పట్టుకున్నారు. చాటుగా రవాణా అయ్యే రు. 11 లక్షలు కిమ్మతు చేసే ధాన్యాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

అన్ని జిల్లాల్లో భూమి సేకరణ: రాష్ట్ర గృహనిర్మాణసంస్థ కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: [illegible] 3 కోట్ల రూపాయలు [illegible] 19 లక్షల [illegible]

1974—75 [illegible] 90 లక్షల రూపాయలు [illegible] 125 [illegible]

1974—75 [illegible] 120 లక్షల [illegible]

ఆంధ్రప్రదేశ్‌కు నిర్ణీత కోటాకు మించి ఎరువులు కేటాయింపు: కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 19: ధాన్యసేకరణలో మంచి కృషిచేసే కేంద్ర సిద్ధాంతంతో పెద్ద మొత్తంలో ధాన్యాని అందచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు నిర్ణయించిన కోటాకంటే అదనంగా ఎరువులను కేటాయించినట్లు లోక్‌సభలో కేంద్ర వ్యవసాయ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండె నేడు ప్రకటించారు.

శ్రీ సూర్యనారాయణ ప్రశ్నకు జవాబుగా ఆయన పై విషయాన్ని తెలియజేశారు.

కొన్ని ప్రశ్నలకు కేంద్ర సహాయమంత్రి జవాబుచెబుతూ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరిపిన తరువాత ఎరువుల పంపిణీ ప్రస్తుత పద్ధతిపై సమీక్షకు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించిందని తెలియజేశారు.

రాష్ట్రాలు జరుపుతున్న ధాన్యసేకరణ, ఏవిధంగానూ ప్రాతిపదికగా ఎరువులను కేటాయించాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలియజేశారు.

ఎరువులలో ప్రయివేటు వ్యాపారాన్ని రద్దు చేయాలన్న సూచనను శ్రీ షిండే తిరస్కరించారు. ఏడెనిమిది సంవత్సరాలక్రితం ఎరువుల రంగంలో పెట్టుబడులను ఆకర్షించటానికై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అనుసరించి ఎరువుల ఉత్పత్తిదారులకు మార్కెటులో కొంత స్వేచ్ఛ యివ్వటం జరిగిందని, ఆ హామీలను ఉపసంహరించటం మంచిది కాదని మంత్రి వివరించారు.

ఎరువులలో 70 శాతం మొత్తాన్ని ప్రభుత్వ యంత్రాంగం ద్వారాను, సహకార సంస్థల ద్వారాను పంపిణీచేయటం జరుగుతోంది. 30 శాతంమటుకే ప్రయివేటు వ్యాపారం ద్వారా పంపిణీ అవుతోంది అని మంత్రి అన్నారు. ప్రభుత్వ సంపిణీ సంస్థలకు వీలైనంత తక్కువగా ఎరువులను యివ్వాలని తాము ఉత్పత్తిదారులకు సలహా యిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఎరువుల వ్యాపారంలో విపరీతంగా బ్లాక్ మార్కెటు జరుగుతున్నదని సభ్యులు ఆరోపించారు.

రాజ్యసభలో ఒకప్రశ్నకు పెట్రోలియం రసాయనాల సహాయమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ సమాధానం చెబుతూ, కొత్త ఎరువుల కర్మాగారాలను ఏర్పాటు చేసేటప్పుడు విదేశీ సంస్థలు పెట్టుబడిపెట్టే ప్రతిపాదన లేదని, మనదేశంలో దొరకని సామగ్రికోసం విదేశాలనుండి ఋణసహాయం తీసుకొనటం వరకే సహాయం పరిమితమైవుందని వివరించారు.

మునిసిపాలిటీల వనరుల పెంపు చర్యలు: శాసనమండలిలో మంత్రి వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 19: పురపాలక సంఘాల వనరులు పెంచి, పౌరులకు ఇతోధికంగా సౌకర్యాలు కలుగజేయడానికి చర్యలు తీసుకుంటామని పురపాలకశాఖా మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేటి ఉదయం రాష్ట్ర శాసనమండలిలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల అభివృద్ధి సంస్థ ఏర్పాటు బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ, ప్రణాళికా బద్ధంగా పట్టణాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ బిల్లు తీసుకురావడం పల్లె— పట్టణాల అభివృద్ధికి కేంద్రం నుండి హెచ్చు నిధులు రాబట్టడానికి దోహదం జరుగుతుందని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు.

బిల్లును సభవారు ఆమోదించారు. [illegible]

[illegible]

శ్రీ కె. రోశయ్య కాం. మాట్లాడుతూ [illegible]

ప్రాంతాల అభివృద్ధి సంస్థ చట్టం పురపాలక సంఘాల చట్టానికి మధ్య సంఘర్షణ లేకుండా చూడాలని ఆయన కోరారు.

శ్రీ పింగళి రామకృష్ణయ్య (ఉపాధ్యాయ) పట్టణాల్లో స్కూళ్ళ భవన నిర్మాణం చేపట్టాలని సూచించారు.

శ్రీ పి. వెంకటరెడ్డి (కాం.) పురపాలక [illegible]

సాగర్ ఆయకట్టు ప్రాంతంలో పరిశ్రమల స్థాపన: ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: [illegible]

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ, నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తులు ప్రాతిపదికగా గల పరిశ్రమలు స్థాపించబడతాయని తెలియ జేశారు. [illegible] ప్రభుత్వ రంగం సంస్థల్లో నిజాం చక్కెర ఫ్యాక్టరీ ఒకటని, తెలంగాణా ప్రాంతంలో కొత్త చక్కెర ఫ్యాక్టరీల స్థాపన బాధ్యత దీనికి అప్ప[illegible]

[illegible] పనులను పూర్తి చేయడానికి వందకోట్ల రూపాయలు అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. నల్గొండజిల్లాలో ఆముదం గింజల ప్రాతిపదికగాగల పరిశ్రమలుస్థాపించబడతాయన్నారు.

నిజాం చక్కెరఫ్యాక్టరీ అధ్యక్షుడు శ్రీ ఇ. వి. రామిరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడాలో కర్మాగారం వెయ్యిమందికి ఉపాధి సమకూరుస్తుందని చెప్పారు. ఫ్యాక్టరీ నిర్మాణం త్వరగా జరిగేందుకు సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

తెలంగాణా ప్రణాళిక, అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ, నల్గొండ జిల్లాలో విస్తృత ప్రాంతంలో ఆముదంగింజలు పండించబడుతున్నందున ఆముదంగింజలు ప్రాతిపదికగాగల పరిశ్రమలు నల్గొండజిల్లాలో ప్రారంభించబడతాయని తెలిపారు.

సైప్రస్‌లో అమెరికా రాయబారి హత్య

హెరక్లియాన్ (క్రీట్), ఆగస్టు 19: నికోసియాలో అమెరికన్ రాయబార కార్యాలయం ఎదుట నేడు జరిగిన అమెరికా వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా, సైప్రస్‌లోని అమెరికా రాయబారి రోడ్జర్ డేవిస్ కాల్చిచంపబడ్డారని సైప్రస్ అధ్యక్షుడు గ్లాఫ్కోస్ క్లిరైడిస్ తెలిపారు. ప్రదర్శకుడొకరు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నట్లు నికోసియా రేడియో తెలిపింది.

రాయబార కార్యాలయం [illegible] పోలీసులను ప్రదర్శకులు భవనంపై దాడి చేయకుండా నిరోధించలేకపోయారని శ్రీ క్లెరైడిస్ చెప్పినట్లు నికోసియా రేడియో పేర్కొన్నది.

అంతకు పూర్వం శ్రీ క్లెరైడిస్ తాను నిర్వహిస్తున్న విలేఖరుల సమావేశం నుంచి ఆ ప్రదర్శనను నిరోధించడానికి హుటాహుటి వెళ్లారు.

సైప్రస్ సంక్షోభం విషయంలో టర్కీ పట్ల అమెరికా పక్షపాతం చూపుతున్నదన్న భావం కారణంగా గ్రీక్ ప్రజలలోను, గ్రీక్ సైప్రియాట్లలోను పెరిగిన కోపం ఈ ప్రదర్శనకు దారితీసింది.

దర్భంగాజిల్లా వరదలలో కనీసం 15మందిమృతి

పాట్నా, ఆగస్టు 19: [illegible] 15 మంది [illegible]

తమిళనాడు నుంచి పాడి పశువులు, పాలు తరలింపుపై ఆంక్షలకు యత్నం

మద్రాసు, ఆగస్టు 19: [illegible]

367 కిలోల నల్ల మందు పట్టివేత

[illegible], ఆగస్టు 19: [illegible] 367 కిలోల [illegible]



గంటల పంచాంగం

శ్రీఆనందనామసం. అధిక భాద్రపద శు.తదియ

1974 వ సం. ఆగస్టు 20 మంగళవారం మంగ : శుద్ధ తదియ : ప. 2.06, ఉత్తర : ప 3 01 వర్జ్యం : రా. 10.50 మొదలు 12 19 వరకు.

1974 వ సం. ఆగస్టు 21 బుధవారం శుద్ధ శు చవితి : ప. 11.36, హస్త : ప 1 21, వర్జ్యం : రా. 9.02 మొదలు 10 34 వరకు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీఆనందనామసం. అధికభాద్రపద శు.తదియ
మంగళవారం

పాకిస్తాన్‌తో సంబంధాలు

—:o:—

పాకిస్తాన్ తో సంబంధాలను మెరుగుపరచుకొని ఉపఖండంలో సుస్థిరమైన శాంతి నెలకొనేట్లు చూడాలని భారతదేశం మొదటి నుంచీ ఆకాంక్షిస్తున్నది. ప్రధాన మంత్రి మొదలు బాధ్యతగల ప్రతి ఒక్కరూ పదేపదే పాకిస్తాన్‌కు ఈ విషయం స్పష్టం చేస్తూనే ఉన్నారు. విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మొన్న హైదరాబాదులో, ఆసియా వ్యవహారాల అధ్యయన కేంద్రం ఆధ్వర్యాన 'భారతదేశము అంతర్జాతీయ పరిస్థితి'పై ప్రసంగిస్తూ, ఈ సంగతినే పునరుద్ఘాటించారు. అంతేగాక పాకిస్తాన్‌ను మరింత బలహీన పరచడం భారత్ ఉద్దేశ్యం కాదని, అలా బలహీనపరచడంవల్ల కలిగే అనర్థాలేమిటో తమకు తెలుసునని ఆయన హామీ ఇచ్చారు. భారతదేశంవల్ల తమకెట్టి ప్రమాదమూ లేదని పాకిస్తాన్ భరోసాగా ఉండటానికి ఇంతకన్నా వేరేమికావాలి? అదీగాక, మొన్నటి దురాక్రమణలో పాకిస్తాన్ రెండు ముక్కలై పూర్తిగా దెబ్బతినిపోయినప్పుడు భారతదేశం తలచుకునిఉంటే పాకిస్తాన్‌ను తుడిచిపెట్టి ఉండేదికదా. కాని పాకిస్తాన్ మనుగడ, ఆదేశంతో సఖ్యత, ఉపఖండంలో శాంతి ఇవే భారత్ ధ్యేయాలు. అందుకనే యుద్ధంలో గెల్చుకొన్న పాక్ భూభాగాలను తిరిగి ఇచ్చివేయడానికి, ప్రమాదకరమని తెలిసి కూడా లక్షమంది పాక్ యుద్ధ ఖయిదీలను విడిచిపెట్టడానికి సిద్ధపడి సిమ్లా ఒప్పందాన్ని భారత్ కుదుర్చుకున్నది. ఆ ఒప్పందం ప్రకారం తనవంతు బాధ్యతలను నెరవేర్చింది. పాకిస్తాన్ ఈ ఒప్పందం ప్రకారం తన కర్తవ్యాలను పాటించకపోగా భారత అణుసాధన పరీక్ష సాకుగా లేనిపోని గగ్గోలు లేవదీసి, సిమ్లా ఒప్పందంనాటి వాతావరణాన్ని, ఆ ఒప్పందం లక్ష్యాలను పూర్తిగా చెడగొట్టాలని పాకిస్తాన్ ప్రయత్నించింది.

అభాండాలు, అతిశయోక్తులతో కూడిన దుష్ప్రచారం వల్ల తామాశించిన ఫలితం కలుగకపోగా, మరింత అపహాస్యంపాలవుతున్నట్లు శ్రీ భుట్టో గ్రహించారో ఏమో అన్నట్లుగా, ఈ మధ్య అకస్మాత్తుగా ఆయన ధోరణి మార్చుకుని భారత్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కారణాలు ఏమైనా పరిస్థితి మళ్ళీ ఒక దారిన పడే అవకాశం ఉంటుంది గనుక భుట్టో ధోరణిలో మార్పు సంతోషించతగ్గదే. అయితే ఈ ప్రకటన ననుసరించి పాకిస్తాన్ తీసుకోవలసిన చర్యలు ఎంత త్వరగా తీసుకొంటుందో వేచి చూడవలసి ఉంటుంది.

ఏమైనా పాకిస్తాన్, భారత్ వల్ల తమకు ప్రమాదం వాటిల్లుతుందని నిజంగా భయపడతూ ఉంటే, ఆ భయాన్ని పోగొట్టుకొనేందుకు ఎటువంటి హామీలైనా పొందవచ్చు; భారతదేశం కూడా అందుకు అన్ని విధాలా తోడ్పడుతుందనడంలో సందేహం లేదు. అయితే ద్వేషము కార్పణ్యము వల్ల ఏదో సాధించగలమనుకుంటూ ఇంతవరకు పాకిస్తాన్ అనుసరిస్తు వచ్చిన విధానం ఇంతటితోనైనా అంతం కావాలి. శాంతియుతంగా సమస్య పరిష్కారం తమ ధ్యేయంగా పెట్టుకుంటే, పాకిస్తాన్‌కు భారతదేశంనుండి ఎటువంటి ప్రమాదము రాదు. పాకిస్తాన్ పట్ల భారత్ విధానంయొక్క అంతరార్థం ఇదే

అదనపు వేతనాల స్తంభన బిల్లు ప్రతిపాదన: లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : కార్మికులు, ఉద్యోగుల అదనపు వేతనాలలో కొంతభాగాన్ని నిర్బంధంగా డిపాజిట్ చేయటానికి ప్రతిపాదించేబిల్లు రాష్ట్రాలకు గల శాసన హక్కులను ధిక్కరించటమే అవుతుందని లోక్‌సభలో నేడు పలువురు ప్రతిపక్ష సభ్యులు గట్టిగా వాదించారు.

రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సుకు మారుగా ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిపాదించటాన్ని ప్రతిపక్షసభ్యులు ప్రతిఘటిస్తూ, యిది కార్మికుల వేతనాల స్తంభనే అవుతుందని అన్నారు. ఈ బిల్లుపై అభిప్రాయాన్ని తెలియజేయటానికి అటార్నీజనరల్‌ను సభకు పిలిపించాలని వారు కోరారు.

సభాపతి జోక్యం చేసుకుని మాట్లాడుతూ బిల్లు ప్రతిపాదన గురించి తాము తీర్పు యివ్వజాలమని, బిల్లును ప్రతిపాదించిన తరువాత చర్చ జరిగిన పిమ్మట దాన్ని ఆమోదించటానికి, తిరస్కరించటానికి సభ్యులకు హక్కుగలదనీ అన్నారు.

ఈ అభ్యంతరాన్ని పోయినవారం మార్క్సిస్ట్ సభ్యుడు శ్రీ సోమనాథచటర్జీ లేవదీశారు. రాష్ట్ర ఉద్యోగులకు, స్థానిక సంస్థల ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించటం రాష్ట్ర అంశమనీ, దానిలో కేంద్రం జోక్యం చేసుకొనటానికి వీలులేదనీ అన్నారు.

ఈ బిల్లుకు సంబంధించిన రాజ్యాంగ పరమైన అంశాలను గూర్చి డి.ఎం.కె. నాయకుడు శ్రీ ఎరాసెజియన్ చర్చ ప్రారంభిస్తూ రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాల అధికారాలలో కేంద్రం జోక్యం చేసుకొనటమే అవుతుందని విమర్శించారు.

బిల్లుపై అభిప్రాయాన్ని తెలియజేయటానికి అటార్నీ జనరల్‌ను సభకు పిలిపించాలని జనసంఘం నాయకుడు శ్రీ వాజపేయి కోరుతూ, రాజ్యాంగంలో పేర్కొన్న వికేంద్రీకరణ అధికారాలు యీ బిల్లు వలన దెబ్బతింటాయని అన్నారు. ఢిల్లీలో నగర పాలక సంస్థలో తమ పార్టీ అధికారంలో ఉన్నదనీ, ఉద్యోగులు అదనపు వేతనాలలో కోత విధించరాదని తమ పార్టీ తీర్మానం చేస్తే, నగరపాలక సంస్థ స్వతంత్ర ప్రతిపత్తిని కాదని కేంద్రం వ్యవహరిస్తుందా అని ఆయన ప్రశ్నించారు.

గుంటూరు పి. జి. కేంద్రం ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19: గుంటూరు లోని పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌కు రు.194 లక్షలు ఖర్చు కాగలదని అంచనా జరిగినట్లు తెలుస్తున్నది.

గుంటూరుకు చెందిన శ్రీ సలాహుద్దీన్ సాహెబ్ ఈ కేంద్రానికి రు. 25 వేలు విరాళమివ్వజూపారట. ఈ కేంద్రానికి ఇంతవరకు రు. 37,636 లు వసూలు అయినట్లు చెప్పబడుతున్నది.

విశ్వవిద్యాలయాల విరాళాల సంఘాన్ని నూటికి నూరు శాతం గ్రాంటు ఈ కేంద్రానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

లేఖలు

'నైతిక బాధ్యత'

ఆర్యా, కేంద్రప్రభుత్వం గత సంవత్సరం మంజూరు చేసిన స్వయంఉపాధి కల్పనా పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 250 మంది ఆయుర్వేదిక్ హోమియోపతిక్ ప్రాక్టీషనర్సుకు ఉపాధి కల్పించింది. దీని క్రింద నెలకు రు. 200 గౌరవ భృతి కూడ ఏర్పాటు చేయబడింది. ఈ పథకం గడువు 74 జూన్ 30తో ముగిసిపోయింది. 12 నెలల పాటు అమలు జరుగవలసి వున్న పథకం 9 నెలలు మాత్రమే అమలు జరిగిన కారణంగా పై ప్రాక్టీషనర్సు తామెన్నుకున్న గ్రామాలలో పూర్తిగా స్థిరపడి స్వయంఉపాధి లక్ష్యాన్ని సాధించలేక పోయారు. కాన రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కనీసం మరొక మూడు సంవత్సరాల వరకు పై పథకం పొడిగింపజేసి, ప్రాక్టీషనర్లు తమ వృత్తులలో స్థిరపడేందుకు దోహదం చేయవలసిందిగా అర్థిస్తున్నాను.

రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి ఇటీవల ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను తాలూకా కొకరిని నియమించనున్నట్లు ప్రకటించియున్నారు. హైజీన్ అండ్ పబ్లిక్ హెల్త్ శాస్త్రాలను తమ కోర్సులలో అభ్యసించి వున్న పై ప్రాక్టీషనర్సును ఫుడ్ ఇన్‌స్పెక్టర్సుగా నియమించడం ఎంతైనా సమంజసం. ఈ మూలంగా ప్రభుత్వం వీరికి శాశ్వత ఉపాధి కూడ కల్పించినట్లవుతుంది. రాష్ట్రంలో 7 ఆయుర్వేదిక్ అండ్ హోమియో కళాశాలలు స్వయంగా నడుపుతున్న ప్రభుత్వంపై వీరికి శాశ్వత ఉపాధి కల్పించవలసిన నైతిక బాధ్యత వున్నదని సవినయంగా మనవి చేస్తున్నాను.

— రాళ్ళభండి నరసింహం, డి.హెచ్.ఎం.ఎస్., అధ్యక్షులు, ప్రకాశం జిల్లా హోమియోపతిక్ కాంగ్రెస్ (ఎర్రగొండపాలెం).

ప్రభుత్వం కోరినన్ని సీట్లు కాకపోయినా, కనీసం 40 శాతం సీట్లయినా ఆంధ్రప్రదేశ్‌కి కేటాయించడం అవసరం. కనీసం ఈ సీట్లయినా లభించేలా, మరొకసారి రాష్ట్రప్రభుత్వం, ఆంధ్ర ఎం.పి.లు కృషి చేయటం అవసరం. లేకపోతే ముఖ్యంగా ఆంధ్ర విద్యార్థులలో అసంతృప్తి ప్రబలే అవకాశం ఉంటుంది.

— టి. ఎస్. ఆర్. మూర్తి, బి. ఎస్‌సి., మండపేట, తూ. గో. జి.

క్రికెట్ ఆటగాళ్ళ నడవడి

ఆర్యా! జులై 18, 1974, గురువారం దినపత్రికలో 'క్రికెట్ విజయం' అన్న శ్రీ కె. జవహర్, విశాఖపట్నం—2, గారి లేఖ చదివి ఈ పుత్తరం వ్రాయాలని పించింది.

మన యింట్లో మనం యెలాగున్నా, ఎలా ప్రవర్తించినా, కనీసం బయటకు వెళ్ళినప్పుడైనా గౌరవంగా, మర్యాదలు, సభ్యత పాటించటం మన కనీస కర్తవ్యం! మంచి సంప్రదాయం!! కాని మనవారు అదేమీ లెక్కచేయక, కనీస బాధ్యతను కూడ విస్మరించి; మన "ఇండియన్" పంక్చువాలిటీ" ని మాత్రమే పాటించి సభకు అంత లేటుగా రావలసిన అవసరం? పోనీ, అనివార్యమైతే, వారి ఆలస్యానికి కారణం అయినా చెప్పారా?! అదీ లేదు! మిగతా అతిథు లందరూ (విదేశీయులు) హాజరైన తర్వాత గంటల తరబడి లేటుగా రావడం మనకు అగౌరవం కాదా? ఈ విషయంలో, ఇలాటి సమయంలో, ఒక పెద్దగా బాధ్యత గల వానిగా, మన హైకమిషనర్ మందలిస్తే వచ్చిన నష్టమేమిటో బోధపడటం లేదు.

పైగా మన, శ్రీ నాయక్‌గారి చేతివాటం (మేజోళ్ళ దొంగతనం) మనకు (మనదేశానికి) ఎంత అప్రతిష్ఠ, ఎంతటి అగౌరవం తెచ్చిందో లేఖకునికి తెలుసనే అనుకుంటాను. జట్టు కెవరు నాయకుడుగా వుండాలి అన్న దానిపై తగూలాడుకునే దానిలో సందవ వంతు ఉత్సాహం ఆటలో చూపించితే, గెలువకపోతే మానె, కనీసం పరువైనా దక్కేది బాగా ఆడారని. కావంటారా?! పైగా శ్రీ వడేకర్‌తో సహా నలుగురు ఆటగాళ్ళు ఆంధ్ర నుండి (విశాఖ స్టేట్‌బ్యాంకు) వున్నారని లేఖకుడు పేర్కొని మరొక్కసారి ఆంధ్రులు పట్టి అప్రయోజకులని చెప్పకుండా చెప్పారు. వెరీగుడ్!

ఆర్. ఎస్. చలపతిరావు, కేరాఫ్ వి. జి. కృష్ణమూర్తి, విటల్‌నగర్, చీరాల.

టర్కీకి ఆయుధ సప్లయిపై అమెరికా వైఖరిలో మార్పు

వాషింగ్టన్, ఆగస్టు 19 : సైప్రస్‌లో టర్కిష్‌సేనలు ఇంకా ముందుకు చొచ్చుకుని వెడుతున్న దృష్ట్యా, ఆ దేశానికి ఆయుధాల సప్లయి విషయమై తన విధానాలను అమెరికా పునఃపరిశీలన జరుపగలదని రక్షణమంత్రి జేమ్స్‌స్లెసింగర్ నిన్న చెప్పారు.

రానున్నకొద్ది రోజులు, గంటలలోనే ఈ సమస్యలను తీవ్రంగా పరిశీలించవలసివున్నదని తాను భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎవరూ వూహించని ప్రాంతాలకు టర్కిష్ సేనల పురోగమనం కొత్త సమస్యలని, దీనిని తాము గుర్తుపెట్టుకొనవలసి ఉన్నదని ఆయన అన్నారు.

సైప్రస్‌లో టర్కిష్ వైనారిటీవర్గాల పరిరక్షణ జరగాలన్న టర్కిష్‌వాంఛను అమెరికా అవగాహన చేసుకున్నది. అయితే ఈ సందర్భంలో టర్కీ కైకొన్నచర్య దాని మిత్రులు, సానుభూతిపరులు వూహించినదానికి, ఆమోదించగలిగేందుకు అతీతంగా వుంది" అని ఆయన చెప్పారు.

సైప్రస్‌లో ఆక్రమిత భూభాగంలో టర్కీ విస్తరణ వల్ల గ్రీక్ ప్రభుత్వంపై ఏదే ప్రభావంపట్ల శ్రీ స్లెసింగర్ ఆందోళన వెలిబుచ్చారు.

టర్కీపై ఉపుత్య సంబంధమైన ఒత్తిడులు తీసుకురాబడగలవని ఆయన సూచించారు కాని, వివరాలు తెలుపలేదు.

ఇది ఇలా వుండగా అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీకిసింగర్ గ్రీక్‌ప్రధాన మంత్రి కాన్‌స్టాంటిన్‌కారమాన్‌లిస్‌కు మరొక సందేశం పంపారని ఏథెన్స్‌లో దౌత్యవర్గాల వారు చెప్పారు. 24 గంటల వ్యవధిలో శ్రీ కారమాన్‌లిస్‌కు డాక్టర్ కిసింగర్ సందేశం పంపడం ఇది రెండవసారి.

మొదటి వర్తమానంలో సైప్రస్‌సంక్షోభంపై అమెరికా వైఖరి వివరించబడింది. రెండవ సందేశం వివరాలు తెలియరాలేదు.


అమెరికా విమానస్థావరాల నుంచి తమ దేశానికి విమానాల రాకపోకలపై గ్రీస్‌పాక్షిక నిషేధం విధించినట్లు ఏథెన్స్‌లోని అమెరికన్ దౌత్యకార్యాలయం అధికారి నిన్న చెప్పారు.

నాటోనుంచి తమ సేనలను ఉపసంహరిస్తున్నట్లు గ్రీస్ ప్రకటించిన 48గంటలలో అమెరికన్‌విమానాలపై పూర్తి నిషేధాన్ని ఏథెన్స్ ప్రకటించిందికాని, అమెరికా విజ్ఞప్తిపై ఆరుగంటల నోటీస్‌లో ఏథెన్స్ విమానాశ్రయానికి అమెరికన్ విమానాల రాకపోకలకు అనుమతించింది.

సైప్రస్‌లో టర్కీసైనిక చర్యను అదుపు చేయడంలో వాషింగ్టన్ విఫలమైనట్లు దేశీ గ్రీక్‌దేశీయులు పలువురుభావిస్తున్న కారణంగా, ఇక్కడ అమెరికన్ వ్యతిరేక భావం పెరగడంతో ఈ నిషేధపువార్త వచ్చింది.

20 వేల మంది ప్రదర్శకులు మొన్న రాత్రి హెరాక్లియన్‌లోని అమెరికన్ విమాన స్థావరం వైపు వూరేగింపుగా వెళ్ళడానికి యత్నించారు కాని పోలీసులు వారిని నిరోధించారు. ఏథెన్స్, సలోనికాలో కూడా ఇలాంటి ప్రదర్శనలు జరిగాయి.

మద్రాసు, ఆగస్టు 19 : తమిళనాడు చక్కెర ఫ్యాక్టరీలకు చెరుకు రేటు నిర్ణయం సందర్భంలో వారి ప్రతినిధులతోను, అధికారులతోను పరిశ్రమల మంత్రి శ్రీ మాధవన్ సమాలోచనలు జరిపారు.



చిత్ర చరిత్రం — శ్రీనివాస్

మయూడు పువ్వులు - ఆరు కాయలు

(ప్రముఖ కథా రచయిత పాలగుమ్మి పద్మరాజుగారి కథ ఇది. దీనికి సినిమా అనువాదా న్ని దాసరి నారాయణరావు చేశారు. దర్శకత్వాన్ని కూడా ఆయనే చేస్తున్నారు.

ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న వ్యక్తి పేరు మద్దిరెడ్డి. గుంటూరు వాస్తవ్యుడు. ఈయన నిర్మించిన సంస్థ పేరు విజయ వేలంగణి పిక్చర్స్.

ఈయన శ్రేష్ఠ కుమార్తె విజయ ఈశ్వరసాన్నిధ్యం చేరుకొంది. ఆమె సంస్మరణ చిహ్నంగా తన సంస్థకు ఈ పేరు యిడినట్లు చెప్పారు. వేలాంగణి భక్తుడు అవడంచేత ఆ పేరును కూడా తన సంస్థకు జతపరచినట్లు చెప్పారు.

గుంటూరులో వ్యవసాయం ముఖ్యవృత్తిగా గల్గిన ఈ మద్దిరెడ్డికి సినిమా వ్యామోహం కలగడానికి కారణం ఏమిటని అడిగాను. చాలా కాలంగా ఈ అభిప్రాయం ఉన్నదని, దాసరి నారాయణరావుగారి కాల్‌షీట్లు దొరికే వరకు ఆగడం జరిగిందని చెప్పారు. ఈ చిత్రం షూటింగు అక్టోబరు నుంచి ఉంటుందట. సంగీతానికి రాజేశ్వరరావును అధిపతిగా పెట్టారట.

కొత్తగా దిగుతున్న మద్దిరెడ్డికి మంచి జరుగుగాక!

దినఫలం

20-8 1974 మంగళవారం

శక సం 1896 శ్రావణమాసం 29

★ మేషం : మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో మాటపట్టింపులు తగవు.

★ వృషభం : వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు.

★ మిథునం : మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగించగలదు. పుణ్యకార్యాలు చేస్తారు.

★ కర్కాటకం : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

★ సింహం : నూతన విషయాలను తెలుసుకొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ కన్య : మీ కార్యక్రమాల్లో అనుకూలత లభించగలదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

★ తుల : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రాగలదు. చికాకులకు గురి కాగలరు.

★ వృశ్చికం : వృత్తిలో ఆదాయం పెరగుతుంది. నూతన వ్యవహారాలు లభించగలవు.

★ ధనుస్సు : మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

★ మకరం : వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలించగలవు.

★ కుంభం : మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

★ మీనం : మీ శ్రమకు తగిన ఫలితం లభించగలదు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

—మహేష్

శాసన సభ్యులకు, విలేఖర్లకు ముఖ్యమంత్రి అల్పాహార విందు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 19 : శాసనసభ బడ్జెట్ సమావేశాలు ముగింపు సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ నెల 16వ తేదీ సాయంత్రం జూబిలీహాలులో శాసన సభ్యులకు పత్రికల వారికి అల్పాహార విందు చేశారు. అనంతరం రవీంద్రభారతిలో శ్రీ ఎం. గఫూర్‌బేగ్ రచించిన "గ్రీష్మంలో వసంతం" నాటికను సచివాలయ సాంస్కృతిక సంఘం వారు ప్రతిభావంతంగా ప్రదర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ సచివాలయ సాంస్కృతిక సంఘం వారు కళారంగానికి చేస్తున్న సేవను ప్రశంసించి తమ సంపూర్ణ సహకారాన్ని అందజేస్తామని అన్నారు.

సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి నాటక ప్రదర్శనను ప్రశంసిస్తూ శాసనసభ సమావేశంతో గ్రీష్మం వెళ్లి వసంతంలో ప్రవేశిస్తున్నామని చమత్కరించారు.

నటీనటులను ఆయన అభినందించారు. నటీనటులు, రచయిత, సాంకేతిక నిపుణులను ముఖ్యమంత్రి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. నాటికను రచయిత శ్రీ గఫూర్‌బేగ్ దర్శకత్వ బాధ్యతను కూడా నిర్వహించారు. సర్వశ్రీ కె. హనుమంతరావు, ఫి. మల్లికార్జునుడు, కె. వెంకటేశ్వరరావు, డి. ఎస్. ప్రసాద్, కె.ఎస్. ఆర్. ప్రసాద్, జి. రామమూర్తి, హరికిషన్, ఎ. సన్యాసిరావు, ప్రతాపరెడ్డి, శ్రీమతి మల్లాది విజయలక్ష్మి, కుమారి రాజేశ్వరి ప్రధాన పాత్రలను ధరించారు.

—o:o—

దారి కాచి కొట్టగా ఒకని మృతి

కాకినాడ, ఆగస్టు 19 : బి. కొత్తూరుకు చెందిన సాగి లక్ష్మీనరసింహరాజును జులై 31 వ తేదీన దారికాచి గొడ్డుకండి వద్ద వెదురు కర్రతో ఒక వ్యక్తి బాగా కొట్టాడని తెలుస్తున్నది. కొత్తూరు గ్రామానికి చెందిన యిద్దరి ప్రోత్సాహంలో యీ పని జరిగినట్లు చెపుతున్నారు. కాకినాడ ఆసుపత్రికి తీసుకు వెడుతుండగా లక్ష్మీనరసింహరాజు మరణించాడు. పిఠాపురం జాయింటు ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ ముందు రాజు మరణ వాఙ్మూలమిస్తూ రాజాల నాగయ్య తనను కొట్టాడని, ఎస్. రామస్వామి, అభూనకుమారుడు వీరభద్రరావు ప్రోత్సాహంతో ఇది జరిగిందని పేర్కొన్నాడు. పోలీసులు నాగయ్యను అరెస్టుచేసి జ్యుడిషియల్ నిర్బంధంలో ఉంచారు. పిఠాపురం సిఐ ఇన్‌స్పెక్టరు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెద్దాపురం డి. ఎస్. పి. శ్రీ ది. కాశీనాథ్, అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి. వి. సుబ్బారెడ్డి పర్యవేక్షణ చేస్తున్నారు. రామస్వామి, వీరభద్రరావు పరారీలో ఉన్నారు. (స్వ.వి.)

—:o:—

ప్రధానికి టిబెటన్ శరణార్థుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : భూటాన్‌రాజు జిగ్మెవాంగ్‌చుక్‌ను హత్య చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణపై భూటాన్‌ప్రభుత్వం అరెస్టుచేసిన 28 మంది టిబెటన్లపై న్యాయమైన విచారణ జరిగేందుకు తోడ్పడవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ భారత్‌లోని టిబెటన్ శరణార్థులు విజ్ఞప్తి చేశారు.

గతమార్చి 28న ఈ 28 మంది టిబెటన్లను భూటాన్ ప్రభుత్వం అరెస్టు చేసిందని, అప్పటినుంచి వారిపై ఆరోపణలు రుజువుపరచే నిర్దిష్టమైన ఆధారాలేవీ చూపలేకపోయిందని వారన్నారు.

కృషి అవసరం

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ సమగ్రతా పరిరక్షణకై రూపొందించబడిన షట్సూత్ర పథకానికి అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కేంద్ర యూనివర్శిటీకి సంబంధించిన 'హైదరాబాద్ యూనివర్శిటీ' బిల్లును ఇటీవల లోక్‌సభ ఆమోదించింది. ఆ సందర్భంలో లోక్‌సభ బిల్లుపై ప్రసంగిస్తూ కేంద్ర విద్యామంత్రి ఈ యూనివర్శిటీలోని మొత్తం సీట్లలో 80 శాతం ఆంధ్రప్రదేశ్‌కి కేటాయించాలని చేసిన రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనను తిరస్కరించారు. ఇది సెంట్రల్ యూనివర్శిటీ కాబట్టి ఇందులో దేశంలోని అన్ని ప్రాంతాల వారికి సమాన విద్యావకాశాలుంటాయని, ప్రత్యేకించి దేశంలోని ఏ ప్రాంతానికీ సీట్ల విషయంలో ఎటువంటి రిజర్వేషన్లు వుండవని, ఈ యూనివర్శిటీ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటవుతుండడం వల్ల ఆ ప్రాంత అభ్యర్థులకు ఎక్కువ ప్రయోజనాలుంటాయని వారు కొన్ని వివరణ లిచ్చారు. కాని ప్రయోజన స్వరూప స్వభావాలను వారు వివరించలేదు.

(1) అసలు సెంట్రల్ యూనివర్శిటీ ఏర్పాటు ప్రతిపాదన ఎందుకు వచ్చింది?

(2) షట్సూత్ర పథకం ఎందుకు రూపొందించబడింది ?

కేంద్ర మంత్రిగారి వివరణలను పరిశీలిస్తే ప్రతివారికి కలిగే సందేహాలు ఇవి. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమాన్ని, షట్సూత్ర పథకాన్ని దృష్టిలో పెట్టుకొని, 80 శాతం సీట్లు ఆంధ్రకే కేటాయించాలని రాష్ట్రప్రభుత్వం చేసిన సూచనను కేంద్రం తిరస్కరించటం, స్వయంగా చిక్కులు కొనితెచ్చుకోవడమే. రాష్ట్ర

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

68 వ సర్గ

దేవి! హర్యృక్షసైన్యానా
మీశ్వరః ప్లవతాం వరః
సుగ్రీవ స్సత్త్వ సంపన్న
స్త్వదర్థే కృతనిశ్చయః 17

అమ్మా! నా మనవి విను. సుగ్రీవుడు సామాన్యుడు కాడు. ఋక్ష వానర సైన్యాలకు అన్నివిధాలా ప్రభువు. బలసంపదలో అతని కతడే సాటి. నిన్ను నిర్బంధంనుంచి విడిపించడానికి నిర్ణయించుకొని ఉన్నాడు. అతని మాట తప్పడు.

తస్య విక్రమ సంపన్నా
స్సత్త్వవంతో మహాబలాః
మనస్సంకల్ప సంపాతా

నిదేశే హరయ స్స్థితాః 18

అతని ఆజ్ఞ ననుసరించి ప్రవర్తించే సైనికు లెటువంటివారో తెలుసునా? సత్త్వసంపన్నులు, మహాబలులు, పరాక్రమానికి సాటిలేనివారు. తల్చుకుంటే ఎక్కడికంటే అక్కడికి రెప్పపాటు కాలములో వచ్చి వాలుతారు.

యేషాం నోపరి నాధస్తా
న్న తిర్య క్సజ్జతే గతిః
న చ కర్మసు సీదంతి
మహత్స్వమితతేజసః 19

అంతేకాదు. దివ్యతేజస్కులు. సామాన్య వానరులు కారు. స్వర్గ మర్త్య పాతాళాలలో ఎక్కడికి వెళ్లాలన్నా క్షణములో వెళ్ళతారు. వారి గమనానికి అడ్డులేదు. ఏలాటి దుష్కర కార్యాలయినా అనాయాసంగా సాధించి తీరుతారు.

[సశేషం]

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచార ఉద్యమం: కేరళలో ప్రతిపక్షాల నిర్ణయం

త్రివేండ్రం, ఆగస్టు 19 : కేరళలో ప్రస్తుతం అధికారంలో గల మిశ్రమ మంత్రివర్గాన్ని దించివేయటానికై ప్రచార ఉద్యమాన్ని నిర్వహించాలని అయిదు ప్రతిపక్షాలైన మార్క్సిస్టు, కేరళకాంగ్రెసు, కె.టి.పి., కె ఎస్ పి, సోషలిస్టు పార్టీల కార్యాచరణ మండలి నిర్ణయించింది.

కార్యాచరణ మండలి జరిపిన సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో యీ విషయాన్ని ప్రకటించారు. ప్రజల కష్టాలకు, అవినీతికి యీ ప్రభుత్వం కారణమనీ, ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదని ఆ తీర్మానంలో వివరించారు

ప్రచార ఉద్యమంలో భాగంగా అన్ని జిల్లాల ప్రధాన పట్టణాలలో జరిగే బహిరంగసభలలో మొదటిది త్రివేండ్రంలో ఆగస్టు 21న జరుగుతుందని కార్యాచరణ మండలి నిన్న ఒక తీర్మానంలో ప్రకటించింది

—:o:—

బర్మాలో వరదలు

రంగూన్ ఆగస్టు 19 : బర్మాకు గత 60 సం.లలో సంభవించని వరద ప్రమాదం సంభవించినట్లు, ఆ దేశపు పత్రికలు ప్రకటించాయి. దేశంలోని అయిదు నదులు పొంగి, కట్టలను కూడా కొన్నిచోట్లతెంచుకుని పంట పొలాలను ముంచి వేస్తున్నది. దాదాపు రెండు లక్షల మందికి నిలువ నీడలేకుండా పోయింది. వేలకొలది ఎకరాలలో పంటలు మునిగిపోయాయని, 30 మంది కనిపించడంలేదని కూడా వార్తలు వచ్చాయి. ప్రభుత్వం తగిన సహాయక చర్యలు చేస్తున్నది.

లైసెన్సు లేకుండా ఫ్యాక్టరీ నిర్వహణ

విజయనగరం, ఆగస్టు 19 : పురికొస తయారుచేసే ఫ్యాక్టరీ ఒకదానిపై సెంట్రల్ ఎక్సైజు అధికారులు ఇటీవల దాడిచేశారు.

లైసెన్సులేని యంత్రాలను, తయారయిన సరకును, కొన్ని పత్రాలను పట్టుకున్నారు.

ఈసు కోస్టు కమర్షియల్ కంపెనీ పేరిట లైసెన్సు లేకుండా సరకును తయారు చేస్తున్నారని ఇన్‌కంటాక్సు కమర్షియల్ టాక్సు చెల్లించకుండా తప్పుకుంటున్నారని అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

సెంట్రల్ ఎక్సైజు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. శేషగిరిరావు తోడ్పాటుతో సూపరింటెండెంట్ శ్రీ కె. సుబ్బరాజు దాడి నిర్వహించారు. దర్యాప్తు సాగుతోంది. స్వ.వి

—:o:—

భీమవరం ప్రాంతంలో ఎరువుల సప్లయి

భీమవరం, ఆగస్టు 19 : రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ఏర్పాటయిన ఎరువుల పంపిణీ సంఘం భీమవరం ప్రాంతంలో గల 43 వేల ఎకరాలలో 3200 ఎకరాలకు ఎరువులు పంపిణీ చేశారని తహసీల్దార్ శ్రీ శివప్రసాదరావు చెప్పారు. (స్వ. వి)

బీహారు నాయకత్వంలో మార్పు: పి.సి.సి. లో విజ్ఞప్తి

పాట్నా, ఆగస్టు 19 : బీహారు ప్రదేశ్ కాంగ్రెసు సమావేశం నిన్నిక్కడ ప్రారంభమైంది. పెక్కుమంది సభ్యులు నాయకత్వ సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నించారు. ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ ఈ సమావేశానికి హాజరు కానందుకు కొందరుసభ్యులు నిరసన తెలిపారు. ఆయన అస్వస్థులుగా వున్నట్లు పేర్కొనబడింది.

వ్యక్తిగత ఆరోపణలు చేయవద్దని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ సీతారామ్ కేసరి సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

కొత్త నాయకుని ఎన్నిక అవసరమని శ్రీ బి. కె. పాండే కోరారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ భోలాపశ్వాన్ శాస్త్రి, శ్రీ యశ్‌పాల్ కపూర్ (ఎమ్. పి.)లు వున్నారు.

బీహారులో జరుగుతున్న ఆందోళనోద్యమాన్ని సమైక్యంగా ప్రతిఘటించాలని పి. సి. సి. అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. శ్రీ జయప్రకాశ్ నారాయణ అభివృద్ధి నిరోధక శక్తులతో చేతులు కలిపారని ఆయన విమర్శించారు.

రాక్‌ఫెల్లర్‌పై ఆరోపణలు నిరాధారం: వైట్‌హవుస్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 19 : న్యూయార్క్ మాజీ గవర్నరు నెల్సన్ రాక్‌ఫెల్లర్ 1972లో డెమోక్రాట్ల జాతీయ మహాసభను భగ్నం చేయడానికి డబ్బు పెట్టినట్లు ఒక అజ్ఞాత వ్యక్తి చేసిన ఆరోపణలలో నిజం లేదని, వాటర్‌గేట్ వ్యవహారాలు పరిశీలించే స్పెషల్ ప్రాసిక్యూటర్ విభాగ్‌జవోస్కీ కార్యాలయం ప్రకటించినట్లు వైట్‌హవుస్ తెలిపింది.

ఈ అజ్ఞాత వ్యక్తి అందజేసిన సమాచారాన్ని అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ స్పెషల్ ప్రాసిక్యూటర్ కార్యాలయానికి పంపినట్లు వైట్‌హవుస్ అధికారి ప్రకటించిన కొన్ని గంటలకు ఈ కార్యాలయం తీర్పును శ్రీ ఫోర్డ్ పత్రికా సంబంధాల కార్యదర్శి వెల్లడించారు.

ఈ అజ్ఞాత వ్యక్తి పంపిన సమాచారాన్ని గురించి స్పెషల్ ప్రాసిక్యూటర్ కార్యాలయం దర్యాప్తు జరిపిందని, ఇపుడు ఆ విషయం పూర్తిగా ముగిసినట్లు భావిస్తున్నదని ఫోర్డ్ పత్రికా సంబంధాల కార్యదర్శి అన్నారు.

రాజస్థాన్‌లో రాబడి పన్ను ఎగవేతదార్లు

జైపూర్, ఆగస్టు 19 : రాజస్థాన్‌లో పెక్కుమంది స్వయం వృత్తిదార్లు ఆదాయం పన్ను చెల్లించడం లేదని, ఆ శాఖ చేసిన దర్యాప్తును బట్టి తెలుస్తున్నది.

రాజస్థాన్ హైకోర్టులోని 5000 లాయర్లలోను, 1200 మంది, రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్స్ 5000 మంది లోను 14—1500 మంది మాత్రమే ఆదాయం పన్ను చెల్లిస్తున్నారట. పన్ను కట్టని వారందరి నుంచి పన్నుల వసూలుకు ఇప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నారు.

వెండి, బంగారం ధరలు

ఆగస్టు 19 :

బొంబాయి మార్కెట్		
వెండి రెడీ	రు.	1130 00
బంగారం	రు.	511—00
కలకత్తా మార్కెట్		
వెండి రెడీ	రు.	1110—00
హైదరాబాద్ మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1115—00
„ 10 గ్రాములు	రు.	12—00

మూషిక వధకు పారితోషికం !

గుల్బర్గా, ఆగస్టు 19 : ఎలుకలను పట్టి చంపితే, ఎలుకకు పదిపైసలు చొప్పున యిస్తామని గుల్బర్గా జిల్లా అభివృద్ధి మండలి ప్రకటించింది. గుల్బర్గా జిల్లాలో ఎలుకల బెడద విపరీతంగా ఏర్పడింది.

ఎలుకలను పట్టిన వ్యక్తి ఆ ఎలుకలను పంచాయతీ అధ్యక్షుని లేదా గ్రామ సేవకుని లేదా యువజన క్లబ్ అధ్యక్షుని సమక్షంలో "ఖననం" చేయాలని లేదా 'దహనం' చేయాలని అప్పుడే ఎలుకలను పట్టినవారికి పారితోషికం లభిస్తుందని జిల్లా అభివృద్ధి మండలి ఒక షరతు పెట్టింది.

జిల్లాలో ఎలుకల బెడద నివారణకోసం కర్నాటక ప్రభుత్వం 8 లక్షల రూపాయలను మంజూరు చేసింది.



'దీని కింకో పేరుండాలి'

1947 నుంచిచూస్తున్నాను స్వతంత్ర దినోత్సవం. నానాటికి తీసికట్టు అన్న నానుడిని నిజం చేస్తూనే వచ్చింది గాని గొప్పగా అనిపించడంలేదు. ఈ సంవత్సరం అయితే మరీను.

స్వతంత్రం ఒక పేడిపండు. దాన్ని పిప్పి చీల్చి చూస్తే పురుగు లుండు అన్నది కూడా దాఖలాలతో సహా రుజువు చేస్తూంది ప్రభుత్వమూ, రాజకీయవేత్తలూ. మా రోజుల్లో అయితేనా అంటూ పూరాతలు, మానాన్నలు బ్రిటిష్ కాలంలో అనుభవించిన సుఖాలు గురించి చెప్తుంటే — పిల్లం పసిపిల్లలు కాని కసం రేదుకదా అనిపించేదిపోయి, నిజమే నేమో అనే నమ్మకం కుదిరేంత ఘోరకాటాన ప్రజల్ని పెట్టె నిరాశ కల్గిస్తూంది స్వతంత్రదేశం.

ఆగస్టు పదిహేనునాడు ఏం చేస్తారు అని ఒక స్కూలు కుర్రాణ్ణి అడిగితే, మిస్సులందరూ బాగా డ్రెస్ చేసుకుని నాళ్ళ పిల్లల్ని వెంట పెట్టుకుని స్కూలు కొస్తారు. చాక్లెట్లు పంచుతారు, వాళ్లపిల్లలని యూనిఫారమ్ నుస్పైడూ ఆడేల్తే గున్నైడూ తీసుకుంటారు అన్నాడు. అంతేకాదుట దిరపతిగుల్లోలాగపిల్లల్ని పొంది పోండి అంటూ కేకలు వేస్తారుట. వాటికి తెలిసినంతమటుకు వాడి ఒకటో క్లాసు నుంచి యిప్పటిదాకా 'రాంబన్ హణిరాడి' పాటే పాడుతున్నారుట. అతరువాత ఒక కొత్త టీచరు 'భారతదేశమసరు తోరే కొట్టుసనో' అని నేర్పించిందిట……ఈ పాటల్లో ఉత్సాహం వచ్చింది. భారతీయాస్ పాట ఒళ్లు పులకరింపచేది. కాని ఏంలాభం? ప్రభుత్వం మనలో ఆశల్ని పూర్తిగా చంపేసింది. స్వతంత్రం అంటే ముఖం మొత్తేలా చేసి ఎందుకొచ్చిన స్వతంత్రం యిది? అనిపించేసింది. ఇన్ని సంవత్సరాల కాలంలో బ్రిటిష్ వారు సమకూర్చిన సదుపాయాలన్నీ లేకుండ చేయడమే కాదు. అసలే జనానికి సదుపాయా లెందుకని? అన్నంత కసిగా ప్రవర్తిస్తూంది ప్రభుత్వం. కడుపు రేని పదార్థంలేదు. కష్ట పడినా కడుపునిండ దారిలేదు. వేద్దామంటే పనిపాటల్లేవు. రాజ్యమేలే ప్రభువులకనుటు కష్టాల్తీ కి మితంలేదు. నలు చేసే దోపిడీకి ఎల్లల్లేవు. పట్టుల్లో మితిమీర్చేందుకు వాళ్ళ కడుపు నిర్దిష్టలేదు. ఏల్లనా మనం ఏమీ చేయం అని బట్టలువేసి ఇటు చింతపడి ప్రయోజనంలేదు. "ఈ స్వతంత్రంనంచే నిరుపాంగ్ర్యం మేలు! ఒక ప్రముఖ్యులకు కట్టుబడి దేశాన్ని బాగుచేస్తాడు నియంత" అంటే శ్రీ కాసా అన్నారు కదా ప్రజాస్వామ్యంలో మనం చేసిన తప్పులు సరిదిద్దుకునే అవకాశం వుంటుంది కనీసం. కానీ నియంత వుంటే అవకాశం వుండదు. అంతకంటే దారుణం యింకోటివుండదు. అంతా ఎంత తప్పులతడక అయినా ప్రజాస్వామ్యం కొలకొత్తగ్గది అని నాకు బోధించారు, యిప్పుడా ధాసా వుండె వుంటే యుఆర్ రైట్ అనేవారేమో ననిపిస్తూంది.

నిజంగా జానెడ బ్రతుకు బ్రతికేరోజుల్లో దానికలం అనిపించలేదు సామాన్యుని. ఆ బ్రిటిషు రాజ్యాన్ని తోసిరాజంటే యిన్ని దొరలరాజ్యంలో 'మనవాడే రాజైతే మనకేం కొదవ' అనుకున్న ప్రజ కీనాడు ఆ దాగా బతుకే మేలనేమో— యీ దౌర్భాగ్యం కంటే అనిపిస్తే…… అంతకంటే సిగ్గుచేటు వుంటుందా? 'నాయిదాశ్యంలో కనీసం గంజికైనా దాగేవాళ్ళం — యిప్పుడు నీళ్ళు కూడా లేవు' అంటోందొకరు. యిదీ మనం 24 సంవత్సరాలగా సాధించినది!

మాఊరిసమస్య

నీటి సమస్య

(10రూ. బహుమతిపొందినలేఖ)

అప్పన్నపాలెం 600 జనాభా కల గ్రామం. ఒకవారికాని, గొట్టపు బావికాని లేక గ్రామస్థులందరూ ఫర్లాంగు దూరం వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు.

పట్నాల వెంకటేశ్వర్లు, అప్పన్నపాలెం, ప్రత్తిపాడు తాలూకా, తూ.గో. జిల్లా.

హైదరాబాదు, ఆగస్టు 19 : జంటనగరాలలోను, ఉస్మానియా విశ్వవిద్యాలయ పోలీసు స్టేషన్ పరిధిలోను ఈ నెల 19 నుంచి 24 వరకు నిషేధాజ్ఞలను పొడిగిస్తూ నగర పోలీసు కమిషనర్ నేడు ఉత్తర్వు జారీచేశారు

దొంగ రవాణా నిరోధానికి గట్టి చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : వస్తువుల దొంగ రవాణాను అరికట్టడానికి, ఈ నేరాలు చేసే వారిని అరెస్టు చేయడానికి పెద్దఎత్తునచర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినదని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నిన్నిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

వస్తువుల దొంగరవాణా తీవ్ర స్థాయికి చేరిందని ఇది మన ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీస్తున్నదని ఆయన అన్నారు. దొంగ రవాణాదారులు అమితంగా ఆస్తులు సంపాదించి, సంఘంలో పెద్ద మనుష్యులుగా చెలామణి అవుతున్నారని వీరు అడుగుపెట్టని ప్రాంతాలలో తామే ప్రభుత్వంగా వ్యవహరిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

దొంగ రవాణాదారులపై మీసా ఉపయోగించే విషయమై పరిశీలన జరుగుతున్నదని, సముద్రాలలో నౌకాదళం నౌకలు గస్తీచర్యలు తీవ్రం చేసినవని, దొంగరవాణాకు కేంద్రాలని భావించినచోట్ల సి. ఆర్. పి. దళాలను పంపదలచామని, సముచిత రీతిలో రాని డబ్బు బాగా గడించినవారి ఆస్తిపాస్తులను తనిఖీ చేయాలని ఆదాయం పన్ను శాఖవారిని ఆదేశించామని శ్రీ గణేష్ వివరించారు.

దొంగరవాణాను అరికట్టడంలో ప్రజల సహకారం చాలా అవసరమని ఆయన కోరారు.

దొంగరవాణా వస్తువులు విక్రయించే బొంబాయి, తదితర నగరాలలో తాను, మరి కొందరు యువకులతో కలిసి ధర్నా జరుప దలచానని ఆయన ప్రకటించారు.

బొంబాయిలో కిలో పంచదార రూ. 5.30

బొంబాయి, ఆగస్టు 19 : బొంబాయిలో చిల్లర దుకాణాలలో పంచదార ధర కిలోకు రు. 5.30 వరకు పెరిగిపోయింది.

పంచదార నిల్వలు బాగా తగ్గిపోయాయని, 2 వేల బస్తాల పంచదార ప్రస్తుతం వున్న దని ఇది కూడా గత నెల వర్షాలలో తడిసి పాడయిపోయినదని బొంబాయి పంచదార టోకు వర్తకుల సంఘం తెలియజేసింది.

చిల్లర దుకాణాలలో ఇటీవలవరకు కిలో పంచదార రు. 4.60 కి దొరికేది. సరకు కొరత ఏర్పడిందనే భావం ప్రజలలో కలగడంతో ఈ ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. నిన్న కొన్ని సహకార దుకాణాలలో తలకు ఒక కిలో పంచదారను కిలో రు. 5 చొప్పున విక్రయించారు.

రాష్ట్రపతి ఎన్నిక: అన్ని రాష్ట్రాలనుంచి బ్యాలెట్ పెట్టెలు ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా మొత్తం 21 రాష్ట్రాల నుంచి బ్యాలెట్ పెట్టెలు నిన్న రాత్రికి పార్లమెంటు భవనానికి చేరుకొన్నాయి. కొత్త రాష్ట్రపతి ఎన్నికకు మొన్న దేశవ్యాప్తంగా పోలింగ్ జరిగింది. యు. పి., రాజస్థాను, మహారాష్ట్రల నుంచి బ్యాలెట్ పెట్టెలు మొన్ననే ఇక్కడకు వచ్చాయి. మిగతా 18 రాష్ట్రాలనుంచి విమానాలలో బ్యాలెట్ పెట్టెలు నిన్న ఇక్కడకు చేరుకొన్నాయి.

బ్యాలెట్ పత్రాల లెక్కింపు మంగళవారం ఉదయం 11.30 గంటలకు పార్లమెంటు భవనంలో ప్రారంభమవుతుంది. ఫలితాన్ని అదే రోజు సాయంకాలం పార్లమెంటులో ప్రకటిస్తారు.

నికోసియాపై టర్కీ సైనికదళాల ముట్టడి

నికోసియా, ఆగస్టు 19 : సైప్రస్ రాజధాని నగరమయిన నికోసియాను టర్కిష్ సేనలు నిన్న పూర్తిగా చుట్టుముట్టినట్లు వార్తలు అందాయి.

టర్కిష్‌సేనలు నిన్న కీలక గ్రామమయిన పైరోయిాని ఆక్రమించుకొన్న అనంతరం నికోసియావైపుగా వచ్చాయి. ఇప్పుడు అవి నికోసియాకు 6.4 కిలోమీటర్ల దూరంలో వున్నాయి.

లార్నాకా—నికోసియా రోడ్డులో పురోగమిస్తున్న టర్కిష్ సేనలు నికోసియా పొలిమేరల్లో టర్కిష్ సంతతికి చెందిన పెద్ద గ్రామాన్ని విమోచనం కావించి, నేషనల్ గార్డ్స్ స్థావరాన్ని చుట్టుముట్టదలచు కొన్నట్లు తెలిసింది.

నికోసియాకు వచ్చే అన్ని రహదారులు ప్రస్తుతం టర్కిష్ సేనల అధీనంలో వున్నాయి.

సైప్రస్ అధ్యక్షుని ఆరోపణ

లండన్, ఆగస్టు 19 : టర్కిష్ సేనలు ముందుకు చొచ్చుకొని రావడాన్ని కొనసాగిస్తున్నాయని, యావత్ సైప్రస్ దీవిని ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్నాయని సైప్రస్ అధ్యక్షుడు క్లెరైడెస్ నిన్న ఆరోపించారు.

శ్రీ క్లెరైడెస్ బి. బి. సి. కి యిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టర్కీ సైనిక చర్యలవల్ల పరిణామాలు కొనసాగించడం దుస్సాధ్యంగా తయారయినదని అన్నారు.

తిరువేంద్రం ఆగస్టు 19 : కేరళ వరద బాధిత ప్రాంతాలలో పర్యటనకుగాను కేంద్ర ప్రణాళికల మంత్రి శ్రీ డి.పి. ధర్ ఢిల్లీ నుండి కొచ్చిన్ వచ్చారు.

చైనాతో సత్సంబంధాలకు భారత్ ఆకాంక్ష: స్వరణ్ సింగ్ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 19 : భారత్ విదేశాంగ విధానాన్ని కొనసాగించడంలో పాక్, చైనాలతో గల సంబంధాలలో మాత్రమే అవరోధాలు కలుగుతున్నవని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్నిక్కడ చెప్పారు.

ఇక్కడి ఆసియన్ స్టడీస్ సంస్థ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, చైనాతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలని భారత్ కోరుతున్నదని ఈ విషయంలో కొన్ని సూచనలు కూడా చేసిందని ఏదేమైనా ఉభయ దేశాల ప్రయోజనాలకోసం మైత్రిని పటిష్ఠం చేసుకోవడం అవసరమని, మన వైఖరిని చైనా సదవగాహన చేసుకోగలదని ఆశిస్తున్నానని అన్నారు.

భారత్, చైనాలు ద్వైపాక్షిక చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఏ పరిష్కారమైనా ఇతర దేశాలతో ఈ రెండు దేశాలకుగల సంబంధాలతో నిమిత్తం లేనిదిగానే వుండాలని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

ఆయన ఇంకా యిలా చెప్పారు :

"మనకు ఇరాక్‌తో సన్నిహిత సంబంధాలు కలవు. మన దేశానికి అవసరమైన 270 లక్షల టన్నుల చమురులో 110 లక్షల టన్నుల మేరకు ఇరాక్‌నుంచి సరఫరా అవుతున్నది. మన దేశంలో సుమారు 80 లక్షల టన్నుల చమురు ఉత్పత్తి అవుతున్నది.

కొంత చమురును ఇరాన్, సౌదీ అరేబియావంటి దేశాలనుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నాము.

నేపాల్, భూటాన్‌లతో మనకు ఎంతగానో సన్నిహిత సంబంధాలు వున్నదీ చాలామందికి గుర్తించలేదు.

ఈ దేశాలకు, భారత్‌కు మధ్య ప్రయాణాలు చేయడానికి అనుమతి పత్రాలు అవసరంలేదు. బంగ్లాదేశ్‌తో సన్నిహిత సంబంధాలు వున్నవి. ఈ దేశంతో మనకు గల సరిహద్దుల గుర్తింపు కార్యక్రమాన్ని పూర్తి చేశాము. బర్మాతోగల సరిహద్దులను కూడా పరిష్కరించుకున్నాము.

నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, బర్మాలకు మనదేశం ఆర్థిక సహాయం చేస్తున్నది. శ్రీలంకతో వున్న ప్రధాన సమస్యను పరిష్కరించుకున్నాము. ఈ దేశానికి కూడా మనం ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నాము.

ప్రాదేశిక సమస్యలపై మొన్ననే నేను ఇండొనేసియా వెళ్లినప్పుడు ఒప్పందం కుదుర్చుకుని వచ్చాను.

అమెరికాతో సంబంధాలు

భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకొనాలన్న అభిలాష అమెరికాకువున్నది. ఈ విషయంలో మనం అమెరికాతో తప్పక సహకరిస్తాము.

ఈ సమావేశానికి ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు (ఎమ్. పి.) అధ్యక్షత వహించారు.

పాకిస్తాన్‌తో మైత్రికి భారత్ కృషి

హైదరాబాదు, ఆగస్టు 19 : పాకిస్తాన్‌తో శాంతియుత సంబంధాలు నెలకొల్పుకొనాలని భారత్ కోరుతున్నదని, పాక్ వైఖరిపై దీని విజయం ఆధారపడి ఉన్నదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్నిక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు.

ప్రపంచంలో ఉద్రిక్తతలు తగ్గించడానికి కృషి జరుగుతున్నదని, నేపాల్, భూటాన్, బర్మా, బంగ్లాదేశ్, శ్రీలంకలతో ఉన్న సత్సంబంధాల మాదిరిగానే భారతదేశం పాకిస్తాన్‌తో కూడా మైత్రి సంబంధాలు నెలకొల్పుకొనాలని కోరుతున్నదని, ఇరుగుపొరుగు దేశాల మధ్య వైరం ఉంటే ఉభయులకు నష్టమేనని ఆయన అన్నారు.

భారత్, పాక్‌సమస్యల పరిష్కారానికి సిమ్లా ఒప్పందం మార్గదర్శకమని శ్రీ సింగ్ పేర్కొన్నారు. మనం ఎంత కృషిచేస్తున్నా పాకిస్తాన్ సహకరించడం లేదని ఆయన విచారం వ్యక్తపరచారు.

పశ్చిమాసియాలో సుస్థిరమైన శాంతి నెలకొనాలంటే ఇజ్రేల్, అన్ని ఆక్రమిత అరబ్ భూభాగాలను ఖాళీ చేయడమే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు.

'కాశ్మీర్‌సమస్యను విడనాడ లేదు: భుట్టో చెప్పినట్లు ఫరూక్ అబ్దుల్లా ప్రకటన

లండన్, ఆగస్టు 19 : కాశ్మీర్ సమస్యను ఇక ప్రస్తావించబోనని సిమ్లా ఒప్పందాన్ని కుదుర్చుకున్న సమయంలో భారత్‌తో ఎన్నడూ చెప్పలేదని పాకిస్తాన్ ప్రధాని భుట్టో పేర్కొన్నారు.

కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా ప్రస్తుతం బ్రిటన్‌లో వున్నారు. ఈయన భుట్టో వైఖరిగా చెప్పినట్లు వెల్లడించారు.

ఫరూక్ అబ్దుల్లా లండన్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్‌ల తమ చర్చలలో కాశ్మీర్‌ను మినహాయించినప్పటికీ ప్రయోజనంలేదని, కాశ్మీర్ భవిష్యత్తు గురించి నిర్ణయించుకోవలసింది కాశ్మీర్ ప్రజలేనని అన్నారు.

కాశ్మీర్ కాశ్మీర్ ప్రజలకు చెందినదని, వారి భవిష్యత్తును గురించి వారే నిర్ణయించుకోవలసివున్నదని భుట్టో తనతో చెప్పినట్లు ఫరూక్ అబ్దుల్లా తెలియజేశారు.

ఫరూక్ అబ్దుల్లా షేక్‌అబ్దుల్లా కుమారుడు. తాను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కూడా కలుసుకున్నానని, పాకిస్తాన్ చర్చలకు ముఖ్యంగా లేదని ఆమె తనతో అన్నారని ఫరూక్ పేర్కొన్నారు.

"షేక్ అబ్దుల్లా, భారత ప్రభుత్వంతో జరుపుతున్న చర్చలు పాకిస్తాన్‌తో అపోహలకు అవకాశమిస్తున్నవని ఫరూక్ అన్నారు.

షేక్ అబ్దుల్లాకు, భారత ప్రభుత్వానికి మధ్య అవగాహన కుదురుతున్నదని, ఆయన కాశ్మీర్ ముఖ్యమంత్రి కానున్నారని వచ్చిన వార్తల గురించి విలేఖరులు అడుగగా ఇప్పుడే వ్యాఖ్యానించడం సబబుకాదని ఫరూక్‌చెప్పారు.

బ్రిటన్‌లో వున్న ప్లెబిసైట్‌ఫ్రంట్, కాశ్మీర్‌లోను, ఆక్రమిత కాశ్మీర్‌లోను వున్న ప్లెబిసైట్ ఫ్రంట్‌లకు ఆర్థిక సహాయం చేస్తున్నదని తమ ప్లెబిసైట్‌ఫ్రంట్ చైనా, లిబియా, అల్జీరియా తదితర అరబ్ దేశాలకు ప్రతినిధి వర్గాలను పంపదలచిందని, బ్రిటన్‌లో 70 వేలమంది కాశ్మీరీలు కలరని ఆయన చెప్పారు.

విజయవాడ రోడ్డు ప్రక్కన కేంద్రవిశ్వ విద్యాలయ భవనాలు

హైదరాబాద్, ఆగస్టు 19 : కేంద్ర విశ్వవిద్యాలయం భవనాలను హైదరాబాద్ నగరం పొలిమేరలలో విజయవాడరోడ్డు ప్రక్కన నిర్మించడం జరుగవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సూచన ప్రాయంగా తెలియజేశారు.

ఆ ప్రాంతంలో అనేకమయిన సౌకర్యాలు వుండడమే కాకుండా, ప్రభుత్వానికి అక్కడ 1500 ఎకరాల స్థలం వున్నదని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి నిన్న సాయంకాలం [illegible]

హృదయస్పందన క్రమబద్ధం: గుంటూరు వైద్యుల ఘన విజయం

గుంటూరు, ఆగస్టు 19 : గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు మానవుని హృదయ స్పందనాన్ని అదుపు చేయడంలోను, క్రమబద్ధం కావించడంలోను ఘన విజయాన్ని సాధించారు.

మొన్న స్వాతంత్ర్యదినోత్సవంనాడు ఈ ఆసుపత్రిలో 60 సంవత్సరాల వయస్సు కల్గిన ఒక రోగి శరీరంలో "పేస్‌మేకర్" అనే సాధనాన్ని అమర్చడం ద్వారా ఆ రోగి హృదయ స్పందనాన్ని విజయవంతంగా అదుపుచేయగలిగినట్లు ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ పి. లక్ష్మణరావు తెలియజేశారు. ఇలాంటి పరికరాన్ని అమర్చడం భారత్‌లో ఇది మూడవసారి. ఆంధ్రలో మొదటి సారి. అమెరికాకుచెందిన మెడ్‌ట్రానిక్స్ సంస్థ తయారు చేసిన ఈ పరికరాన్ని మానవ శరీరంలోపల అమర్చిన తర్వాత హృదయ స్పందన మామూలుగా ఉన్నంత వరకు ఆ పరికరం క్రియారహితంగా ఉంటుంది.హృదయ స్పందనం వేగం తగ్గిపోయినప్పుడు పరికరం పని చేయనారంభించి హృదయ [illegible]

ఈ పరికరం అమర్చబడిన రోగిపేరు శ్రీ ఎ.రామకృష్ణారావు. ఆయన ఇప్పుడు సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నారు. డాక్టర్ లక్ష్మణరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వీరభద్రారెడ్డి నాయకత్వాన పని చేసిన వైద్య బృందానికి ఆయన తన కృతజ్ఞతలు తెలుపుకొన్నారు. పరికరాన్ని అమర్చక పూర్వం తాను ఎంతో బాధపడ్డానని, పరికరాన్ని అమర్చిన తర్వాత ఆ బాధ లేదని ఆయన అన్నారు.

హృద్రోగ నివారణకు ఉపయోగించే సరికొత్త సాధనాలను కొనుగోలు చేయుటకు దానికి తోడు వర్తకుల నుంచి రెండు లక్షల రూపాయల విరాళాలు సేకరించారు. ఈ సొమ్ముతో వివిధ పరికరాలను కొనుగోలు చేశారు. ముఖ్యమంత్రి సెప్టెంబర్‌ఒకటవతేదీన ఇక్కడకు వచ్చినప్పుడు వీటికి ప్రారంభోత్సవం చేస్తారు.

హృదయ స్పందనాన్ని క్రమబద్ధం చేసే పరికరం అయిదు పాదరసపు "సెల్స్"తో 30 మాసాల పాటు పని చేస్తుంది. ఆ తర్వాత కొత్త సెల్స్‌ను పెట్టవలసి ఉంటుంది. దీనికి [illegible]

పైలట్ల సమ్మెలో జోక్యానికి కేంద్రం తిరస్కృతి

బొంబాయి, ఆగస్టు 19 : ఎయిర్ ఇండియా పైలట్ల సమ్మె విషయంలో జోక్యం చేసుకొనవలసిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదని అంతర్జాతీయ పైలట్ల సంఘానికి వ్రాసిన లేఖలో కేంద్ర పౌరయాన శాఖ కార్యదర్శి స్పష్టం చేశారు.

భారతీయ పైలట్లు తమ ఆందోళనను విరమించాలని అంతర్జాతీయ పైలట్ల సంఘం సలహా ఇవ్వాలని కూడ కేంద్ర పౌరయాన మంత్రి శ్రీ రాజ్ బహదూర్ కోరుతున్నట్లు ప్రభుత్వ కార్యదర్శి తెలియజేశారు.

స్లోవ్ పద్ధతి విషయమై భారత పైలట్ల వాదనలను కేంద్రమంత్రి శ్రీ రాజ్ బహదూర్ విన్నారని అయితే యీ పద్ధతికి వ్యతిరేకంగా గట్టి అభ్యంతరాన్ని యీ సంఘం చూపలేక పోయిందనీ ఆ లేఖలో స్పష్టం చేశారు.

అంతర్జాతీయ ప్రముఖ విమాన సంస్థలన్నీ స్లోవ్ పద్ధతిని అనుసరిస్తున్న విషయాన్ని కూడ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి పేర్కొన్నారు.

అంతర్జాతీయ సంఘం సలహా

ఎయిర్ ఇండియా సంస్థ విమానాల మార్గంలో విమానాలను నడుపవద్దని అంతర్జాతీయ పైలట్ల సంఘం తమ విభాగాలకు సలహా యిస్తారని తెలుస్తున్నది.

దీనివలన ఎయిర్ ఇండియా విమానాల రాకపోకలకు కొంత దెబ్బతగులుతుంది.

ఎయిర్ ఇండియా పైలట్ల సంఘంలో ముగ్గురు నాయకులను బర్తరఫ్ చేయాలని ఎయిర్ ఇండియా సంస్థ నిర్ణయించినట్లు కూడా తెలుస్తున్నది.



సంగీత కళాకోవిదుడు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఒసగిన కళా ప్రపూర్ణ అనే గౌరవ డాక్టరేట్ పట్టాన్ని ఈ నెల 3న జరిగిన స్నాతకోత్సవంలో ఛాన్సలర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నుంచి అందుకొన్న దృశ్యం. చిత్రంలో కనిపిస్తున్న ఇతరులు కేంద్ర మంత్రి శ్రీ డి. పి. ధర్, వైస్ ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య.

చర్చలు ముగిసేవరకు పన్ను హెచ్చింపు ఆపుదల: మద్రాస్ ఫిలిం పరిశ్రమ విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 19 : తమిళనాడు ప్రభుత్వం సినిమా ఆటలపై పన్నును పెంచినందుకు నిరసనగా సినిమా టాకీసులను మూసివేసే ఉద్యమాన్ని కొనసాగించాలని రాష్ట్ర సినిమా టాకీసుల యజమానులు డిస్ట్రిబ్యూటర్లు నిన్న జరిపిన సమావేశంలో నిర్ణయించారు.

నిన్నటి సమావేశంలో శ్రీ శివాజీగణేశన్ దక్షిణభారత సినీ కళాకారుల సంఘం అధ్యక్షుడు, శ్రీ ఎం. జి. రామచంద్రన్, శ్రీ బి. నాగిరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారనీ వీరంతా యీ నిర్ణయాన్ని బలపరుస్తున్నారనీ దక్షిణ భారత ఫిలిం వాణిజ్య సంస్థ కార్యదర్శి శ్రీ డి. రామానుజం తెలియజేశారు.

ప్రభుత్వంతో జరిపే చర్చలు ముగిసే వరకు పెంచిన పన్నును అమలు జరుపకుండా ఆపినట్లయితే సినిమా టాకీసుల యజమానులు తిరిగి టాకీసులను తెరవటానికి సిద్ధంగా ఉన్నట్లు శ్రీ రామానుజం తెలియజేశారు.

ప్రభుత్వంతో పోరాటం జరపటం సినీ పరిశ్రమ భావం కాదనీ చర్చలు జరపటమే తమ ఉద్దేశ్యమనీ యీ సమావేశంలో ప్రముఖులు పేర్కొన్నారు.

సమావేశంలో శ్రీ శివాజీగణేశన్ ప్రసంగిస్తూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి చర్చలకు ఫిలిం పరిశ్రమ ప్రతినిధులను ఆహ్వానించాలని కోరారు. వినోద పన్ను ఎగవేత నిరోధానికి చట్టంలో మార్గాలు కనుగొనవచ్చునని ఆయన సూచించారు.

సత్తెనపల్లిలో నూలు మిల్లు

సత్తెనపల్లి, ఆగస్టు 19 : మూడుకోట్ల రూపాయల పెట్టుబడితో సత్తెనపల్లిలో సహకార నూలు మిల్లు ఏర్పాటుకు పనులు చురుకుగా సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య ఆధ్వర్యంలో సన్నాహాలు సాగిస్తున్నారు.

బీహార్ విద్యార్థుల ఉద్యమం శాంతిభద్రతల సమస్య కాదు : రైల్వే మంత్రి ప్రకటన

పాట్నా, ఆగస్టు 19 : బీహారులో విద్యార్థుల ఉద్యమాన్ని శాంతిభద్రతల సమస్యగా పరిగణించటం తప్పు అని రైల్వే మంత్రి శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రా నిన్న యిక్కడ స్పష్టం చేశారు.

బీహారు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సమావేశంలో శ్రీ మిశ్రా ప్రసంగిస్తూ, యువకులు, విద్యార్థులు జరిపే శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరపడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ కార్యకర్తలు విద్యార్థులను యువకులను అవాంఛనీయ వ్యక్తులుగా పరిగణించకుండా వారితో కలిసిమెలిసి పనిచేయాలని కూడా శ్రీ మిశ్రా సలహా యిచ్చారు.

ప్రధాని విధానాలకు బలం చేకూరటానికి కాంగ్రెసుపార్టీ భారత కమ్యూనిస్టుపార్టీతో పొత్తు కుదుర్చుకోవాలని తాముకోరుతున్నట్లు శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యాదవ్ ప్రసంగిస్తూ, బీహారులో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగుపరచడానికి తాము ఒక వారం రోజులు ఉండగలనని అన్నారు.

రైల్వే సిబ్బంది సమ్మె: రాష్ట్రపతి అభిప్రాయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : ఇటీవల జరిగిన రైల్వే సమ్మె విషయంలో మీ జోక్యాన్ని గురించి చాలా వ్యాఖ్యలు వినవచ్చాయి. దీనిని గురించి మీరేమైనా చెబుతారా అని రాష్ట్రపతి శ్రీ గిరితో ఇంటర్వ్యూలో పి. టి. ఐ. విలేఖరి ప్రశ్నించగా వారిలా అన్నారు:

జరిగిన దానిని మరిచిపోవాలనే ఈ విషయంలో కార్మికులు యజమానులకు నేను యిచ్చే సలహా. ఏ పరిశ్రమ కోసమైనా యజమానులు, కార్మికులు భాగస్వాములు. కార్మికులే ప్రధాన భాగస్వాములని కూడా నేనంటాను. గత అర్ధ శతాబ్దికి పైగా నేను వ్యక్తం చేస్తూ వస్తున్న అభిప్రాయమిది. జాతీయంగాను, అంతర్జాతీయంగాను కూడా చరిత్ర ప్రసిద్ధి చెందిన పెక్కు రైల్వే సమ్మెలకు నేను నాయకత్వం వహించాను.

"నేను నాయకత్వం వహించిన సమ్మెలు, ఆ సందర్భంగా జరిగిన లాకౌట్ల సందర్భాలన్నింటిలోను కార్మికులుగ ఎలాంటి విద్వేష భావం లేకుండా మళ్లీ పనిలో చేరారు. ఏ సమయంలోను కూడా కార్మికుల సంఘీభావం దెబ్బతినరాదు. కార్మికులలో సమ్మె చేసేవారు, సమ్మె చేయనివారు అనే చీలిక తేరాదు.

"ఇటీవల జరిగిన సమ్మె విషయంలో దుష్ప్రవర్తనం, విద్రోహానికి బద్ధులు కాని వారి నందరినీ, ఎలాంటి పగ సాధింపు చర్యలు, సర్వీసు విచ్ఛిత్తి లేకుండా పనిలోకి తీసుకోవాలన్నది నా కోరిక. ఇది జరిగితే మనం తర్వాత విచారించవలసిన పని ఉండదు. రైల్వేల ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.

"17 వ తేదీన నేను రైల్వే మంత్రిని కలుసుకున్నాను. విద్రోహం, దుర్వర్తన చర్యల ఆరోపణలు లేని ఉద్యోగులందరినీ మళ్లీ పనిలో చేర్చుకొనే విషయమై మేము ఫలప్రదమైన చర్చలు జరిపాము. ప్రతి ఒక్కరికీ సంతృప్తి కలిగే విధంగా ఈ విషయం త్వరలో పరిష్కారం కాగలదని ఆయన నాకు హామీ ఇచ్చారు. ఈ కృషిలో అన్ని పార్టీలు సమైక్యం కావాలని నేను కోరుతున్నాను.

త్వరితగతిని న్యాయం చేకూరగలదని నేను నమ్ముతున్నాను."

ప్రశ్న: స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి రాష్ట్రపతి కార్యాలయానికి అవుతున్న ఖర్చు విషయమై ఎంతో విమర్శ జరుగుతోంది. భారత వంటి బీద దేశం ఇంతటి ఖర్చును భరించగలదా? భారీ మొత్తాలు ఖర్చు పెట్టి భారత ప్రభుత్వ ఖాతాకు ఖర్చు వ్రాస్తున్నారు. ఈ మొత్తం లక్షలలో వుంటోంది. దీనిపై మీకు ఏమైనా అభిప్రాయాలు వున్నాయా?

సమాధానం: "రాష్ట్రపతి భవన్ ఖాతాపై బడ్జెట్ పుస్తకంలో చూపబడే పెద్ద మొత్తాలన్ని రాష్ట్రపతి కోసం ఖర్చుచేసినవి కావు. వాస్తవానికి రాష్ట్రపతి భవన్‌లో వుండడం నాకు ఇబ్బందిగానే వుండేది. నా అవసరాలు చాలా స్వల్పం. నేను విలాసజీవితానికి అలవాటుపడిన వాడిని కాను. నేను రాష్ట్రపతి భవన్ ఆవరణలోని చిన్న ఇంటిలోనికి మారాలని వాంఛించి, ఈ విషయం ప్రధానికి వ్రాశాను. కాని ఆమె వద్దని సలహా ఇచ్చారు.

'రాష్ట్రపతి భవన్‌కు అయ్యే ఖర్చులో చాలాభాగం ఈ పెద్ద భవంతిలోని 350 గదులు, దాని ఎస్టేట్, తోటల నిర్వహణకు సరిపోతుంది. రాష్ట్రపతి, ఆయన సచివాలయం ఖాతా కింద స్వల్ప మొత్తం మాత్రం ఖరు అవుతుంది.

"అన్ని ఖాతాల కింద అయే ఖర్చులో పొదుపు జరిగేట్లు చూడాలని నేను నాపదవీ కాలంలో యత్నించాను. జీతాలు, భత్యాలపై పెంపుదల మినహాయించి మిగతా ఖాతాల పై ఖర్చు పెరగకుండా చూశాను. నా సీనియర్ అధికారుల సహాయంతో ప్రతి నెలా నేను స్వయంగా లెక్కలు తనిఖీ చేసేవాడిని. అకౌంట్లు అన్నింటిని ఆడిటర్ జనరల్ ఆడిట్ చేసేవారు.

ప్రశ్న: రాష్ట్రపతి పదవీ విరమణ చేసిన తర్వాత మీ కార్యక్రమం ఏమిటి?

సమాధానం:— "స్వేచ్ఛా పౌరుని జీవనం కోసం నేను ఎదురు చూస్తున్నాను. నేను ఈ పదవినించి విరమించడంతో నా రాజకీయ జీవితం ముగిసిందని నేను అనుకోవడం లేదు. జాతి నన్ను ఎంత ఆదరంగా చూసింది. నేను నిర్వహించిన పదవులన్నింటిలోను, ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకుని నాకు చేతనైన విధంగా వారికి సేవచేయుడానికి యత్నించాను. ఈ విధమైన సన్నిహితత్వాన్ని ముఖ్యంగా కార్మిక సోదరులతో సన్నిహితత్వాన్ని కొనసాగించగలనని నేను ఆశిస్తున్నాను."

—:o:—

మాచెర్లలో బీదలకు భూముల పట్టాలు

మాచెర్ల, ఆగస్టు 19 : మాచెర్ల డిప్యూటీ తహసిల్దార్ కార్యాలయంలో 171 మంది భూములు లేని బీదలకు 248.75 ఎకరాల భూమిని, 85 మందికి 3.87 ఎకరాల విస్తీర్ణంగల ఇండ్లస్థలాల పట్టాలను జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అందచేశారు.

నర్సారావుపేట ఆర్. డి. ఓ. శ్రీ పార్థసారథి వేదిక అలంకరించారు. డిప్యూటీ తహసిల్దారు శ్రీ కె. వి. రమణ రావు స్వాగతం చెప్పారు.

వరి భూములకు ఎరువుల వాడకంపై వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : వర్షాధారపు వరి భూములలో ఎరువులు వేయడానికి సంబంధించిన షెడ్యూలును జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి రూపొందించింది. దేశం మొత్తంలో ఇలా సాగు ఉన్న భూములలో సుమారు 30 శాతంవరకు వరిపంట పండింపబడుతున్న ప్రాంతాలలో ఈ షెడ్యూలు వర్తిస్తుంది.

ఖరీఫ్ పంటకు హెక్టారు 1కి 60 కి. నత్రజని, 30కి ఫాస్ఫేట్, 30 కి. పొటాష్ వాడాలని ఈ మండలి సూచించింది.

మొదటి దశలో అనగా నాట్లు సమయంలో నత్రజని వాడకూడదు. రెండవ దశలో హెక్టారు 1కి 15కి. నత్రజని వాడాలి. అనగా విత్తనాలు చల్లాక 45 రోజులు గడిచాకనే ఇలా చేయాలి.

[illegible] 10 లేక 15 రోజులు ముందుగా నత్రజని వాడాలి. అది కూడా హెక్టారు 1కి 15కి. మాత్రమే.

ఇలా హెక్టారుకు 30 కి. నత్రజని వాడటం వలన 3 నుండి [illegible] టన్నుల వరకు పంట లభిస్తుంది.

ఈ రకం ప్రయోగంలో వరి మొక్కలకు కలుపు వలన ప్రమాదం ఒక ముఖ్య సమస్య. అందుకనే ముందుగా కలుపు లాగివేయాలి. ఆ పని చేతితో తీసివేయవచ్చు. లేదా కొన్ని మందులు చల్లవచ్చు. ఇది జరగాకనే నత్రజని ఎరువు వాడాలి.

—:o:—

కర్నాటకలో పోలీసు కాల్పుల సంఖ్య

బెంగుళూరు, ఆగస్టు 19 : కర్నాటక [illegible] 32 సందర్భాలలో పోలీసు కాల్పులు జరిగాయని, 10 మంది మరణించారని శాసనసభలో ప్రభుత్వం [illegible]

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.